క్లుప్తంగా

చెక్కు అందజేత



బాధితుడికి చెక్కు అందిస్తున్న ఎంపీపీ దేవక్క

రామగిరి: మండలంలోని బేగంపేటకు చెందిన గాజుల కొమురయ్య గౌడ్ అనే గీత కార్మికుడు ఇటీవల తాటిచెట్టుపై నుంచి పడి తీవ్ర గాయాలు కాగా, బీసీ సంక్షేమ శాఖ నుంచి మంజూరైన రూ.15 వేల ఎక్స్‌గ్రేషియా చెక్కును ఎంపీపీ ఆరెల్లి దేవక్క శుక్రవారం బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బుర్ర వెంకటేశం గౌడ్‌సర్పంచ్ బుర్ర పద్మ, ఎంపీటీసీ మారగొని కరుణ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం యువత జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి విష్ణు గౌడ్, నాయకులు మారగోని కుమారస్వామి గౌడ్, బుర్ర శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ విశ్వాసమే విజయానికి మార్గం



అవగాహన కల్పిస్తున్న ఫిజియోథెరపిస్ట్

జూలపల్లి: విద్యార్థుల ఆత్మవిశ్వాసమే పరీక్షల్లో విజయానికి తొలిమెట్టని ప్రముఖ ఫిజియోథెరపిస్టు డాక్టర్ సాధ్వి మైథిలీ అన్నారు. మండలంలోని తేలుకుంట కస్తూర్బా బాలికల విద్యాలయం,పెద్దాపూర్ ఆదర్శ మోడల్ పాఠశాలలో 9,10 తరగతుల విద్యార్థులకు పరీక్షల్లో విజయం సాధించేందుకు విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి, హెచ్‌ఎం పద్మశ్రీ ఏఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

ఎలిగేడులో స్వచ్ఛ శుక్రవారం



ధూళికట్టలో పనులు పరిశీలిస్తున్న సర్పంచ్

ఎలిగేడు: మండలంలోని గ్రామ, గ్రామాన స్వచ్ఛ శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామాల్లో రోడ్ల వెంట చెత్తను, డ్రైనేజీల్లో పేరుకపోయిన చెత్తాచెదారాన్ని తీయించి శుభ్రం చేయించారు. ఇంటింటికీ తిరుగుతూ నీటి నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటిని పారబోశారు. పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, ఎంపీవో అనిల్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి



కంటివెలుగు శిబిరం ప్రారంభిస్తున్న ఎంపీపీ

రామగిరి: అర్హులైన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకుని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ తుంగాని సమ్మయ్య సూచించారు. ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామ పంచాయతీలో శుక్రవారం కంటివెలుగు శిబిరం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దొడ్డ గీతారాణి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎంపీడీవో కలికోట శ్రీనివాస్, ఎంపీవో వేణుమాదవ్, డాక్టర్లు కొట్టె కుమార్, శ్రీవాణి, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

కమాన్‌పూర్: మండలంలోని గుండారంలో కంటివెలుగు శిబిరాన్ని శుక్రవాం ఎంపీపీ రాసకొండ లక్ష్మి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల ఓదెలు, ఉప సర్పంచ్ రాసకొండ చంద్రమౌళి. ఎంపీవో శేషయ్య, పంచాయతీ కార్యదర్శి నరేశ్, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎలిగేడు: మండలంలోని సుల్తాన్‌పూర్‌లో నిర్వహిస్తున్న కంటి వెలుగులో శుక్రవారం 138 మందికి కంటి పరీక్షలు చేసి 29 మందికి కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు మెడికల్ ఆఫీసర్ నిస్సీక్రిస్టీనా తెలిపారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ నిస్సీక్రిస్టీనా, సర్పంచ్ వెంకటేశ్వర్ రావు, మెడికల్ ఆఫీసర్ స్వప్న, ఆర్.అఖిల, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

ఎనిమిదేళ్లుగా జీతాలు రాలే..!

- ఆగమ్యగోచరంగా పశుమిత్రలు
- సేవలు చేసినా గుర్తింపు నిల్
- జీతాల కోసం ఎదురుచూపు
- జిల్లాలో విధులు నిర్వహిస్తున్న 30 మంది



వేతనాల కోసం తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న పశుమిత్రలు

ఓదెల: గ్రామాల్లో పాడి పశువుల సంరక్షణ కోసం ప్రభుత్వం నియమించిన పశుమిత్రలు ఎనిమిదేళ్లుగా వేతనాల కోసం నిరీక్షిస్తున్నారు. జిల్లాలో 30 మంది పశుమిత్రలు పనిచేస్తున్నప్పటికీ వారి పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. పశు సంపదను కాపాడడానికి గ్రామాల్లో సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించటం కోసం ఎనిమిదేళ్ల క్రితం ప్రభుత్వం డీఆర్‌డీఏ నుంచి నియమించారు. వీరికి జీతం ఎంత ఇవ్వాలని తెలపకుండానే నియమించుకున్నారు. పశుమిత్రలకు హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో 15 రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. శిక్షణ సమయంలో ఏలాంటి వేతనం ఇవ్వకపోవటంతో సొంత ఖర్చులతోనే శిక్షణ పూర్తిచేశారు. క్షేత్రస్థాయిలో పశుపోషకులకు -పశుసంవర్ధక శాఖకు వారధిగా పశుమిత్రలు పనిచేస్తున్నారు. గ్రామాల్లో మూగజీవాలు అంతరించి పోకుండా ఉండడం కోసం, వాటికి వివిధ రకాల వ్యాధులు రాకుండా పశుమిత్రలు పనిచేస్తున్నారు. ఎనిమిదేళ్లుగా గ్రామాల్లోని పశువుల దవాఖానాల్లో డాక్టర్ల సమక్షంలో పనిచేస్తున్న పశుమిత్రలు పనిచేసిన కనీసం వేతనం చెల్లించకపోవటంతో నిరాశలో ఉన్నారు. వేతనం చెల్లించక పోయినప్పటికీ కనీసం పనికి తగ్గట్టు చెల్లించాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం గొర్ల కాపరులకు పంపిణీ చేసే గొర్రెలను బరువు లెక్కించడం, వాటి చెవులకు ట్యాగ్‌లు వేయటం లాంటి పనులు చేస్తున్నారు. పశుసంవర్ధక శాఖ అధికారులు సైతం పట్టించుకోవడం లేదని, కనీసం గుర్తింపు లేకుండా వెట్టి చాకిరి చేయిస్తోందని వాపోతున్నారు. తమకు యూనిఫాం, గుర్తింపుకార్డులు, గ్లౌజులు, మాస్కులు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎన్నోసార్లు వివిధ స్థాయిల అధికారులకు వినతిపత్రాలు అందించినా.. ఫలితం లేకుండా పోయిందని వాపోతున్నారు. ప్రభుత్వం చేసిన పనికి వేతనం చెల్లించి, వేతనం స్కేలును నియమించి ఆదుకోవాలని పశుమిత్రలు విజ్ఞప్తి చేస్తున్నారు.

నయా పైసా ఇవ్వలేదు



పశుమిత్రగా ప్రభుత్వం నియమించి ఏనిమిదేళ్ల గడిచినా.. చేసిన పనికి నయాపైసా చెల్లించలేదు. కరోనా సమయంలో కూడ పశు సంపద నష్టపోకుండా గ్రామాల్లో పనిచేశాం. చేసిన పనికి ఇప్పటివరకు జీతాలు ఇవ్వలేదు, వేతనాలు ప్రకటించడం లేదు. వేతనాలు లేకుండా వెట్టి చాకిరీ చేస్తున్నాం.
– తుమ్మల సంధ్య, పశుమిత్ర, హరిపురం

కనీస సదుపాయాలు కల్పించాలి



జిల్లాలో పనిచేస్తున్న పశుమిత్రలకు కనీస సదుపాయాలను కల్పించాలి. మాస్కులు, గుర్తింపు కార్డులు, యూనిఫాంలు ఇవ్వకపోవటంతో నానా ఇబ్బందులు పడుతున్నాం. పశువుల కృతిమ గర్భధారణపై మిత్రలకు శిక్షణ ఇవ్వాలి. ఎలాంటి చిల్లిగవ్వ రాకపోవటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.– సుధ, పశుమిత్ర, కొలనూర్

మందులతో కూడిన కిట్లు ఇవ్వాలి



గ్రామాల్లో పనిచేస్తున్న పశుమిత్రలకు మందులతో కూడిన కిట్‌లు అందించాలి. హైదరాబాద్‌లో 15 రోజుల పాటు శిక్షణ పొందిన డబ్బులు చెల్లించలేదు. తహసీల్ కార్యాలయాల్లో వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ ఫలితం లేదు. వెంటనే ప్రభుత్వం కనికరించి ఆదుకోవాలి.
– నెరెళ్ల నర్మద, పశుమిత్ర, ఓదెల

రాష్ట్రాలన్నీ తెలంగాణ వైపు చూస్తున్నాయి

- ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి



సీసీరోడ్లు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దాసరి

కాల్వశ్రీరాంపూర్: రాష్ట్రాలన్నీ తెలంగాణ వైపు చూస్తున్నాయని, సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్లగా సుపరిపాలన అందిస్తున్న సీఎం కేసీఆర్‌ను సీఎంలు అభినందిస్తున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. తెలంగాణను ఆదర్శంగా తీసుకుంటామని పలు రాష్ట్రాల సీఎంలు బహిరంగంగానే ప్రకటించడం దీనికి నిదర్శనమన్నారు. మండలంలోని మంగపేట, పెగడపల్లి గ్రామాల్లో సీసీరోడ్లు, యూనాని ఆస్పత్రి భవనం, యోగా ఆడిటోరియం శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం కాల్వశ్రీరాంపూర్‌లో కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మి వరప్రదాయిని అయిందన్నారు. కులమత వర్గ బేదం లేకుండా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని దేశ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, జెడ్పీటీసీ వంగళ తిరుపతి రెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష, ఏఎంసీ చైర్మన్లు పురుషోత్తం, రాంచంద్రా రెడ్డి, ఎంపీడీవో రామ్మోహన్, ఎంపీవో గోవర్దన్, సర్పంచులు మంగ, సజాత, ఎంపీటీసీలు నిర్మల, జట్టి దేవేందర్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ దేవయ్య, బీఆర్‌ఎస్ పార్టీ మండల కన్వీనర్ రాజకొమురయ్య, యునాని వైద్యులు రవినాయక్, నబీర్ సుల్తానా, అశ్రఫ్ సుల్తానా, ఆర్‌ఐలు, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన విద్య

- ఎమ్మెల్యే కోరుకంటి చందర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖనిటౌన్: కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ గురుకులాలు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని, మెరుగైన ఉత్తీర్ణత సాధిస్తున్నాయని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ప్రశాంత్ నగర్‌లోని మహాత్మా జ్యోతీబాపూలే బాలికల పాఠశాలలో శుక్రవారం జరిగిన పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు, వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదవాలని, చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఉపన్యాసాలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రజిత, ఏటీపీ కట్ల లీలావతి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో రాష్ట్రం సుభిక్షం

గోదావరిఖని: సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రం సుభిక్షంగా ఉందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, దీంతో ప్రతి ముఖంలో ఆనందం వెల్లివిరుస్తుందన్నారు. ప్రత్యక్షంగా ప్రజలతో సంబంధాలు ఉండే రేషన్ డీలర్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో డీలర్లు ప్రకాష్ రెడ్డి, అంకూస్, నర్సయ్య, ప్రభంజన్ రెడ్డి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి



ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న సీపీఐ నాయకులు

పెద్దపల్లిరూరల్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం డిమాండ్ చేశారు. గ్యాస్ ధరల పెంపుపై పెద్దపల్లి బస్టాండ్ వద్ద శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి నిరసన చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రూ.410 ఉన్న గ్యాస్ సిలిండర్ ధర బీజేపీ పాలనలో రూ. 1200 చేరిందని ఇదే ప్రధాని మోదీ ఘనత అని ఎద్దేవా చేశారు. పేదలు కష్టపడి సంపాదించిన సంపదను దోచి పెద్దలకు పంచుతున్న ప్రధాని మోదీ నిగద్దె దింపక తప్పదన్నారు. కార్యక్రమంలో నాయకులు సతీష్, ఉదయ్, రమేష్, మానస్‌కుమార్, బాలసాని లెనిన్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల నిరసన

పాలకుర్తి: పెంచిన గ్యాస్ సిలిండర్ల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల బీఆర్‌ఎస్ నాయకులు బసంత్‌నగర్ బస్టాండ్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కట్టెల పొయ్యి మీద వంట చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఇంజపూరి నవీన్, వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు మల్లెత్తుల శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

గ్యాస్ ధరలు తగ్గించే వరకూ ఆందోళన

సుల్తానాబాద్: కేంద్ర ప్రభుత్వం సామాన్య మధ్యతరగతి ప్రజల నుంచి విరిచేందుకే గ్యాస్ ధరలు పెంచిందని ఎంపీపీ బాలాజీ రావు అన్నారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట రాజీవ్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గ్యాస్ ధర తగ్గించే వరకు ఆందోళన చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతి మండల పార్టీ అధ్యక్షుడు ప్రేంచందర్ రావు , ముత్యం రమేశ్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు క్యాదాసీ చంద్రమౌళి, బాపూరావు సింగిల్ విండో చైర్మన్లు సందీప్ రావు, శ్రీగిరి శ్రీనివాస్ ,రాజ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ దీక్ష

రామగుండం: కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ శుక్రవారం అంతర్గాం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు ఒక రోజు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ ఆముల నారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ చర్యలు సామాన్య ప్రజల నడ్డి విరిచే విధంగా ఉన్నాయన్నారు. దీక్షలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బానోతు తిరుపతినాయక్, ఎంపీపీ దుర్గం విజయ, వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మి, టీటీఎస్ అంతర్గాం సర్పంచ్ కుర్ర వెంకటమ్మ, ఉప సర్పంచ్ పెరుమాళ్ళ శశికుమార్, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

కనీస వేతన జీవో 22 అమలు చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

జ్యోతినగర్: ప్రభుత్వం కనీస వేతనాల జీవో–22ను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ అనుబంధ రామగుండం ఇండస్ట్రీయల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నాంసాని శంకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం రామగుండం కార్పొరేషన్ ఐదో డివిజన్ శ్రీనగర్ కాలనీ రోడ్డులో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 6 న హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం ఎదుట తలపెట్టిన మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్రంలో 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతనాలు సవరించాలని, ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చిన ఐదు జీవోలను గెజిట్ చేయాలని, జీవో నెంబర్–22ను తక్షణమే రాష్ట్రంలోని కాంటాక్ట్ కార్మికులకు అమలు చేయాలని డిమాండ్లతో పెద్ద ఎత్తున జరిగే మహాధర్నాలో ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు కాంట్రాక్టు కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దండ రాఘవరెడ్డి, ఎండీ యాకూబ్, మల్లేశ్, రాజబాబు, సాంబయ్య, వేణు, రాజ్ కుమార్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతన జీవో అమల్లోకి తీసుకురావాలి

రామగుండం: రాష్ట్రం ఆవిర్భవించినప్పటి నుంచి కాంట్రాక్టు కార్మికుల వేతన జీవోలు సవరించకపోవడంతో లక్షలాది మంది కాంట్రాక్టు కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారని సీఐటీయూ జిల్లా కోశాధికారి ఎం.రామాచారి అన్నారు. శుక్రవారం రైల్వే కాంట్రాక్టు కార్మికులతో ఈనెల 6న చలో హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయానికి అధిక సంఖ్యలో తరలిరావాలని కరపత్రాలను ఆవిష్కరించారు. ఎన్నో కార్మిక ఉద్యమాల నేపథ్యంలో 2021 జూన్‌లో ఐదు జీవోలకు ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ గెజిట్ చేయకుండా ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందన్నారు. 'చలో లేబర్ కమిషనర్' విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బి.శ్రీనివాస్ కుమార్, శ్రీని వాస్, సంజీవ్, సంతోష్, సమ్మయ్య పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన

కమాన్‌పూర్: మండలంలోని రొంపికుంటలో శుక్రవాం బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేదమంత్రోచ్ఛారణ మధ్య ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం నుంచి ఉత్సవ విగ్రహాలను ఊరేగించి ప్రతిష్ఠించారు. కార్యక్రమానికి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు హాజరై దేవతామూర్తులను దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రాసకొండ లక్ష్మి, సర్పంచ్ కట్కం రవీందర్,పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ధర్మారం: మండలంలోని దొంగతుర్తిలో శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సహకార సంఘాల జిల్లా చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి సర్పంచ్ ముత్యాల చంద్రశేఖర్, ఎంపీటీసీ దాడి సదయ్య, బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు బాలసాని లింగయ్య, నాయకులు అలువాల తిరుపతి, ముదాం శ్రావణ్ కుమార్‌పాల్గొన్నారు.

ఘనంగా కుంకుమ పూజ

కమాన్‌పూర్: మండలంలోని రొంపికుంటలో శుక్రవారం బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు నిర్వహించారు. మహిళలు మంగళహారలతో తరలివచ్చి కుంకుమ పూజలు చేశారు. ఉత్సవాలకు భారీగా మహిళలు, ఇతర గ్రామాల నుంచి వచ్చిన బంధువుల సందడితో కోలాహలంగా మారింది.

విద్యార్థులకు స్ట్రెస్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న వైద్యాధికారి

ధర్మారం: రాబోయే పదో తరగతి పరీక్షలలో విద్యార్థుల మనోధైర్యానికి సంబంధించిన స్ట్రెస్ మేనేజ్‌మెంట్‌పై ధర్మారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదో తరగతి విద్యార్థులు, మోడల్ స్కూల్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి అనుదీప్ మాట్లాడుతూ మానసిక వికాసం, మనో ధైర్యాలకు సంబంధించిన విషయాలతో పాటు స్ట్రెస్ మేనేజ్‌మెంట్, టైం మేనేజ్‌మెంట్ అంశాలను విద్యార్థులకు వివరించారు. పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించటానికి ఆరోగ్యపు అలవాట్లు క్రమశిక్షణ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పౌష్టికాహారాన్ని తీసుకోవటం, చెడు అలవాట్లకు దూరంగా ఉంటే విద్యార్థులు ఉత్తమ పౌరులుగా మారుతారన్నారు. కార్యక్రమంలో ఎంఈవో చాయాదేవి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మన్నె దీనా, దామోదర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం

రామగిరి: మండలంలోని పన్నూర్ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ 9వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారి అభిషేకం , హోమం, కలశ స్థాపన, కుంభ సంప్రోక్షణ, మహాప్రసాదం పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. తహసీల్దార్ చల్ల రామ్మోహన్, జెడ్పీటీసీ మెదరవేణి శారద, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఇజ్జగిరి రాజు, సర్పంచ్ అల్లం పద్మ, ఆలయ కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆరు శ్రీనివాస్ యాదవ్, సదానందం, వెంకటేశ్, చేతి రవీందర్‌ను సన్మానించారు.

ఎల్లమ్మ ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం సబ్బితంలో శుక్రవారం ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణపు పనులను గౌడసంఘం గ్రామ అధ్యక్షుడు సుద్దాల సతీశ్ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ చుంచు సదయ్య, మాజీ సర్పంచ్ చంద శంకర్, నాయకులు సదయ్య, శ్రీనివాస్, రమేశ్, రాంబాబు, నరేశ్, నారాయణ, సదయ్య, రాజు పాల్గొన్నారు.

నేడు రామాలయ నిర్మాణానికి భూమిపూజ

జూలపల్లి: మండలంలోని కుమ్మరికుంటలో రామాలయ నిర్మాణానికి నేడు భూమిపూజ చేస్తున్నట్లు సర్పంచ్ మేచినేని సంతోశ్‌రావు, ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశ్ యాదవ్ తెలిపారు. కార్యక్రమానికి పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, ఎంపీపీ రమాదేవి, హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

సంక్షిప్త వార్తలు

సీఈవోకు సన్మానం

సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ మండలంలోని కనుకుల సీఈవో బొంగోని శంకరయ్యగౌడ్ పాక్స్ ఎంప్లాయీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన సందర్భంగా శుక్రవారం చైర్మన్ కోట వీణ, పాలకవర్గం, సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, డైరెక్టర్లు అశోక్, శంకరయ్య, రమేష్, శ్రీనివాస్, నారాయణ, లలిత, జగన్, కనకమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

మైనార్టీ రుణాలకు ఇంటర్వ్యూలు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మైనార్టీ రుణాలకు లబ్ధిదారుల ఎంపికకు శుక్రవారం ఇంటర్వ్యూ నిర్వహించారు. మండలానికి రెండు యూనిట్లను కేటాయించగా ఇంటర్వ్యూకు 66 మంది హాజరైనట్లు ఎంపీడీవో రాజు తెలిపారు. ఎంపీవో సుదర్శన్, ఏపీవో సంపత్, దివ్య, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

జీతాలు ఇప్పించాలని వేడుకోలు

సుల్తానాబాద్: గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లకు జీతాలను ఇప్పించాలని గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు జొన్నకోటి వెంకన్న ఆధ్వర్యంలో శుక్రవారం డీపీవో చంద్రమౌళికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వెంకన్న మాట్లాడుతూ జీతాలు లేక ఇల్లు గడవడానికి అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు జొన్నకోటి వెంకటేశ్, సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు ఆసరి రమేశ్ ,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ అంతర్గం మండల అధ్యక్షుడు రాజలింగు, జీపీల సిబ్బంది పాల్గొన్నారు.

దరఖాస్తు గడువు పొడిగింపు

రామగిరి: ముత్తారం మండలం దర్యాపూర్ పంచాయతీ పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో 6 నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 8 వరకు గడువు పొడగించినట్లు ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి తెలిపారు. ఏప్రిల్ 16 ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.

కల్యాణం.. కమనీయం



స్వామివారి కల్యాణంలో పాల్గొన్న ఆర్జీ–2 జీఎం, భక్తులు



వేణుగోపాల స్వామి కల్యాణం నిర్వహిస్తున్న పూజారులు

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ 37వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వేద పండితులు శ్రీమాన్ గోవర్ధనగిరి జగన్నాథచార్యులు, ఆలయ అర్చకులు మధూసుదనాచార్యులు కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్జీ–2 జీఎం మనోహర్ దంపతులు, సింగరేణి అధికారుల, భక్తులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్: పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయ వార్షికోత్సవంలో శుక్రవారం రాత్రి రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వేణుగోపాలస్వామి, ఆలయ కమిటీ చైర్మన్ పల్లా మురళీధర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత, వైస్ చైర్మన్ బిరుదు సమత, ఎంపీపీ బాలాజీ రావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.